## కేంద్ర మంత్రి మనోహర్‌లాల్‌కు ఘన స్వాగతం

కేంద్ర మంత్రి మనోహర్‌లాల్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న రాష్ట్ర టీయూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త :** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించడానికి కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ రాష్ట్రానికి విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర టీయూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్, సుల్తాన్య, జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్ఐసి వృత్తి పరిరక్షణ దినోత్సవం

పాల్గొన్న ఎల్ఐసి ప్రతినిధులు

**పెద్దేముల్, జనవరి 24,ప్రభాతవార్త:** ఎల్ఐసి వృత్తి పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి దినోత్సవానికి డివిజన్ నాయకులు గట్టెపల్లి నర్సింహారెడ్డి, జోనల్ నాయకులు బుచ్చిరెడ్డి పాల్గొన్ని ఏజెంట్ల విధులు, బాధ్యతలు గుర్తుచేశారు. శుక్రవారం ఎల్ఐసి ఏజెంట్స్ వృత్తి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరు పట్టణంలోని ఎస్ఓ కార్యాలయంలో లియాఫి ఎస్ఓ వడ్ల శ్రీనివాస్ అధ్వర్యం లో ఏపిపి ఏజెంట్స్ ప్రోఫేషన్ ప్రొటెక్షన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఎం.వెంకటప్ప , కన్వీనర్ కే.అంజయ్య, మాజీ అధ్యక్షులు బంటారం బిచ్చప్ప, మోహ న్‌రెడ్డి, ఆనంద్‌రావు, సురేందర్, గౌరీశంకర్, భీమ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి

**మేడ్చల్, జనవరి 24. ప్రభాతవార్త ః** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా పరిధి గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో శుక్రవారం రూ.6.4 కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల శంకుస్థానలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మల్యే మల్లారెడ్డితో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామి మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఆరు పథకాల్లో ఇప్పటికే మూడు పథకాలను అమలు చేశారని అన్నారు. పేదల సంక్షేమం కోసం రైతు బరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో, మున్సిపాలిటీలల్లో సభలు నిర్వహించి అర్హులైన వారి ఎంపిక ప్రక్రియ కొనసాగుతున్నదని చెప్పారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని, అభివృద్ధిలో రాజీ లేకుండా ముందుకు సాగుతున్నదన్నారు. ఈ కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్లు అమరం సరస్వతి, దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, సముద్రాల హంసరాణి, సాకర బోయిన రజిత, మాజీ జడ్పిటిసి, మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజా హరినాథ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కృష్ణ గౌడ్, శ్రీధర్, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఉరెళ్లను చేవెళ్ల మున్సిపాల్టీలో కలపొద్దు

### చేవెళ్ల జాతీయ రహదారిపై బైఠాయించిన గ్రామస్తులు

చేవెళ్ల జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న ఉరెళ్ల గ్రామస్తులు

**చేవెళ్ళ, జనవరి 24, ప్రభాతవార్త** ఉరెళ్ల గ్రామాన్ని చేవెళ్ల మున్సిపాల్టీలో కలుపోద్దంటూ ఉరెళ్ల గ్రామస్తులు మూకుమ్మడిగా డిమాండ్ చేశారు. నూతనంగా ఎర్పాటు కానున్న చేవెళ్ల మున్సిపాల్టీలో ఊరెళ్ల గ్రామాన్ని కలుపకుడదని శుక్రవారం చేవెళ్ల జాతీయ రహదారిపై ఉరెళ్ల గ్రామస్తులు బైఠాయించారు. ఉరెళ్ల గ్రామాన్ని చేవెళ్ల మున్సిపల్‌లో కలుక కూడదని చేవెళ్లలో దర్నా చేసి అడ్డుకోవాలని మాజీ ఎంపిపి శివప్రసాద్, మాజీ సర్పంచ్ జాంగిర్‌లు చేప్పారని, మళ్లీ పోలీసులకు సమాచారం ఇప్పించి తమను అడ్డుకునేలా చేశారని గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేశారు. తమకు దర్నా చేయమని చేప్పి ఇలా అడ్డుకోమని పోలీసులను తమపైకి తోలడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఉరెళ్ల గ్రామాన్ని మున్సిపల్‌లో కలుపాలని మాజీ వైస్ ఎంపిపి శివప్రసాద్,మాజీ సర్పంచ్ జాంగిర్‌లు చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్యకు వినతి పత్రం ఇవ్వడం ఎంత వరకు సమంజసమన్నారు. రోడ్డుపై గ్రామస్తులు బైఠాయించడంతో పోలీసులు గ్రామస్తులను అరెస్ట్ చేశారు.ఉరెళ్లను మున్సిపాల్టీలో కలుపకుడదని ఆర్డిఓ చంద్రకళకు, ఎంపిడిఓ హిమబిందుకు వినతి పత్రం సమర్పించారు. ఉరెళ్ల గ్రామానికి చేందిన యువకులు మహమ్మద్ ఆసీఫ్, కావాలి కరుణాకర్, బాయికాడి రాములు, బండ్ల భాస్కర్, మంగళి జంగయ్యలతో పాలు సుమారు 70 మంది గ్రామస్తులన్నారు.

## శంషాబాద్‌లో సిఎం రేవంత్ రెడ్డికి ఘనస్వాగతం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 24 :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం విదేశీ పర్యటనకు వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుక్రవారం ఉదయం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. విజయవంతంగా పర్యటన ముగించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన అనుచరులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కొన్ని రోజులుగా దావోస్ తదితర విదేశాలలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోట్లాది రూపాయల నిధులను తెలంగాణ అభివృద్ధి కోసం సమకూర్చి రికార్డు స్థాయిలో పెట్టుబడులు పెట్టేందుకు కృషి చేసిన సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

**ఇబ్రహీంపట్నం, జనవరి 24, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం మెగాజాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక ఒ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10:00గంటలకు ఆదిత్య ఎంటర్‌ప్రైజెస్ అధ్వర్యంలో కొంగరకలాన్‌లోని ఒ ప్రముఖ కంపనీలో మహిళా అభ్యర్థులకు ఉద్యోగ నియామకాలు చేపడుతున్నట్లు చెప్పారు. విద్యార్హతలు పదవ తరగతి పాస్/ఫేయిల్, ఇంటర్, డిగ్రీ, డిప్లమా పాస్/ఫేయిల్ విద్యార్హతను బట్టి ఉద్యోగం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉద్యోగం వచ్చిన వారికి ఉచితంగా భోజనం, బస్సు సౌకర్యం ఉంటుందని ఉద్యోగాన్ని బట్టి రూ.15వేలు జీతం ఇవ్వనున్నట్లు కంపని సిబ్బంది వివరించారు.

## కొడంగల్‌లో ప్రజాపాలన గ్రామసభలు

**కొడంగల్ రూరల్, జనవరి 24, ప్రభాతవార్త :** మండలంలోని, హస్నాబాద్,పెద్ద నందిగామ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. ఇందులో వచ్చిన వారి పేర్లు ప్రత్యేక అధికారి ఉషశ్రీ చదివి వినిపించారు, జాబితాలో పేర్లు రానివారు,ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఉషశ్రీ, పంచాయతీ సెక్రెటరీ మండల అధ్యక్షుడు నందరం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# రేషన్ బియ్యం అక్రమ దందా..?

**-పేదోళ్ళ బియ్యం పక్కదారి**
**-కొడంగల్ కేంద్రంగా దందా**
**-విజిలెన్స్ దాడుల్లో పట్టుబడ్డినా నామమాత్రపు కేసులే..**

డిసిఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న బియ్యం బస్తాలు

దౌల్తాబాద్‌లో గతంలో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

**కొడంగల్,జనవరి 24ప్రభాతవార్త**

పేదోడి బియ్యంతో వ్యాపారం చేస్తు పెద్దోళ్ళు లక్షలు అర్జిస్తున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా తెలిసినా రెవెన్యూ అధికారులు కమీషన్‌లకు కక్కుర్తి పడి అటువైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రెక్కాడితే గాని డొక్కాడని బడుగు జీవుల కడుపు నింపేందుకు తెలంగాణా ప్రభుత్వం రూపాయి కిలో పథకం ప్రవేశపెట్టింది. అయితే కరోనా సమయం నుంచి ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంది.ప్రతి నెల ఉచిత బియ్యాన్ని సరఫరా చేస్తుంది.అయితే అక్రమార్కులు వాటిపైనా రాబంధుల్లా వాలుతున్నారు. పేదోడి బియ్యాన్ని పక్కదారి పట్టించి నల్ల బజారుకు తరలిస్తు కోట్లు గడిసు ్తన్నారు.గరీబోళ్ళ నోటి కాడి కూడును లాగేసుకొని కోట్లు గడిస్తు తాము నవాబులగా మారుతున్నారు. పట్టణానికి చెందిన ఒకరిద్దరు వా ్యపారులతో పాటు ఇతర మండల కే ంద్రానికి చెందిన మరో వ్యాపారితో కలిసి పెద్ద మొత్తంలో బియ్యం దందా చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వ్యాపారానికి సహకరించే కొంత మంది అధికారులకు కొమ్ముకాస్తే మరికొంతమందికి ముడుపులు అందిస్తుండడంతో బియ్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. బియ్యం తరలించే సమయంలో స్థానికులు ఎవరైనా అధికారులకు సమాచారం ఇచ్చిన వెంటనే పలుకుబడి ఉన్న రాజకీయ వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ అధికారులకు వెళ్తాయి.దీంతో వారు కూడ వ్యాపా రుల నుంచి వచ్చిన కాడికి దండుకొని వదిలేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. బహిరంగ మార్కెట్‌లో కిలో బియ్యం రూ.40 రూ.45 వరకు లభిస్తు న్నాయి. రేషన్ దుకాణాల ద్వారా ప్రభుత్వం ఉచితంగా బియ్యం సరఫరా చేస్తుంది.బజారులో నాణ్యమైన బియ్యం రూ.45కు పైగానే పలుకుతుంది.అక్రమాలను అడ్డుకునే వ్యవస్థే లేకపోవడంతో రేషన్ బియ్యం పథకం కొందరు అవినీతి పరులకు వరంగా మారింది.బియ్యం అక్రమ రవాణాకు దళారులు తహతహలాడుతుండగా అధికారులు మాత్రం చేతులెత్తిసినట్లు కనిపిస్తుంది. ఫలితంగా కొడంగల్ కేంద్రంగా రేషన్ దందా ఎన్నో ఏళ్ళ నుంచి జోరుగా సాగుతుండగా నామమాత్రంగా కూడ తనిఖీలు చేపట్టడం లేదు.బియ్యం దందాలో పట్టుబడితే దొంగలు లేదంటే దొరలు అన్నట్లు సాగుతున్న ఈ దందాలో కొందరు రేషన్ డీలర్‌లు స్టాక్ పాయింట్ నిర్వహకులే భాగస్వాములుగా ఉన్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలాండగా రేషన్ బియ ్యం దందా కొడంగల్ ప్రాంతంలో నిత్యకృత్యంగా మారింది. చూడడానికి చిన్న విషయంగానే కనిపిస్తున్నా బియ్యం వ్యాపారులు ప్రతి ఏటా కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు.రేషన్ దుకాణాలు లబ్దిదారుల నుంచే కాకుండా ప్రభుత్వ వసతి గృహాల నుంచి వార్డెన్‌లు పాఠశాలల నుంచి కొందరు ఉపాధ్యాయులు బియ్యం అమ్ముతుండడంతో వ్యాపారులు రూ.10 నుంచి రూ.12 దాకా బియ్యం కొనుగోలు చేస్తున్నారు. వాటిని రైస్‌మిల్లులకు,కోళ్ళ కంపెనీలకు తరలించి రూ.18 నుంచి రూ.20 దాకా విక్రయిస్తున్నట్లు సమాచారం.అదే బియ్యాన్ని రైస్‌మిల్లర్లు రిసైక్లింగ్ చేసి మార్కెట్‌లో రూ.40 నుంచి రూ.45 దాకా విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది.అక్రమ బియ్యంకు సంభందించి గతంలో ఒకరిద్దరు వ్యాపారులపై కేసులు సైతం నమోదైయ్యాయి. దీంతో కొన్ని రోజుల పాటు స్దబ్దంగా ఉన్న బియ్యం దందా మళ్ళీ ఉపందుకున్నట్లు సమాచారం. గతంలో చాలా సార్లు అక్రమంగా తరలిస్తున్న బియ్యం లారీలు, బోలేరో వాహనాలు,ఆటోలను పట్టుకొని డబ్బులు తీసుకొని వదిలేసినట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. రేషన్ బియ్యం దందా కొడంగల్ కేంద్రంగానే యధేచ్చగా కొనసాగుతుంది.పట్టణానికి చెందిన ఒకరిద్దరు వ్యాపారులతో పాటు ఇతర ప్రాంతానికి చెందిన వ్యాపారి భారీగా బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు.కొడంగల్ మండలంతో పాటు పక్క మండలాలు దౌల్తాబాద్,మద్దూర్ తదితర ప్రాంతాల నుంచి రేషన్ బియ్యాన్ని సేకరించి కొడంగల్‌కు తీసుకువస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. నెలనెల లారీల్లో బియ్యాన్ని ఇతర రాష్ట్రాలతో పాటు నూకల పేరుతో కోళ్ళదాణా కంపెనీలకు ఫీడ్ కంపెనీలకు ఎగుమతి చేస్తు లక్షలు,కోట్లు గడిస్తున్నారు.ఇప్పటికైనా పేదల బియ్యం అక్రమంగా తరలకుండా ఉన్నతాధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటుతో బియ్యం అక్రమార్కుల ఆటకట్టించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా సేవే ప్రథమ కర్తవ్యం..

**-ఊహించని రీతిలో వికారాబాద్ అభివృద్ధి చేస్తా..**
**-రూ.66.22 కోట్ల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన**
**-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**

అమృత్ పథకం కింత నీటి సరఫరా పనులకు శంఖుస్థాపన చేస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి

**వికారాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** ప్రజలకు నిరంతరం సేవ చేయడమే నా ప్రథమ కర్తవ్యమని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ జిల్లా గ్రంథాలయ ప్రాంగణంలో రూ.66.22 కోట్ల టియుఎఫ్ఐడిసి నిధులతో సీసీ రోడ్లు, పార్కులకు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మున్సిపల్ పరిధిలోని రామయ్యగూడ ఎంఐజిలో అమృత్ 2.0 పథకం క్రింద రూ.12 కోట్ల నిధులతో నీటి సరఫరా అభివృద్ధి, కాలనీ పార్కు పనులకు శంకుస్థాపన చేశారు. రిక్షా కాలనీలో రూ.1.43 కోట్ల వ్యయంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులకు స్పీకర్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎవరూ ఊహించని రీతిలో వికారాబాద్‌ను అభివృద్ధి పరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ కె.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం, కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు శ్రీదేవి, స్వాతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, డీఎంహెఓ వెంకటరవణ, ఆర్డీవో వాసు చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టరేట్‌లో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 24, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రారంభించారు. కలెక్టరేట్‌లో 35 కంప్యూటర్లతో పాటు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) ల్యాబ్ జిల్లా శిక్షణ కేంద్రాన్ని, నాలుగవ తరగతి ఎంప్లాయిస్ అసోసియేషన్ నిర్వహించే స్టేషనరీ, జిరాక్స్ సెంటర్‌ను ప్రారంభించారు. డిఆర్డిఓ సహకార ఇందిరమ్మ మహిళ శక్తి మన దుకాణం క్యాంటిన్ ను స్పీకర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టరేట్‌లో కోటక్ మహీంద్రా బ్యాంక్, వికారాబాద్ బ్రాంచ్ సహకారంతో అందించిన రెండు నూతన అంబులెన్స్ సేవలను స్పీకర్ ప్రారంభించారు. కలెక్టరేట్ ఆవరణలో ఎస్బిహెచ్ ఏటీఎం ను స్పీకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డిఆర్డిఓ శ్రీనివాస్, ఎస్.బి.ఐ. బ్రాంచ్ మేనేజర్ పద్మజ, మెయిన్ బ్రాంచ్ మేనేజర్ విట్టల్, ఎల్డిఎం బి.యాదగిరి, ఈడీఎం సయ్యద్ మహమూద్ ఆలీ, కోటక్ మహేంద్ర బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ రాఘవేంద్ర గౌడ్, ఏరియా హెడ్ ప్రశాంత్ కుమార్, ప్రభుత్వ బిజినెస్ హెడ్‌లు సుబ్రహ్మణ్యం, శ్యామల ఘంటసాల పాల్గొన్నారు.

ఖానాపూర్ శివారులో వేగంగా కొనసాగుతున్న బీటి రోడ్డు పనులు

## చింతలపల్లి టూ ఖానాపూర్ రోడ్డు

### వేగవంతంగా బీటి రోడ్డు పనులు.. గ్రామస్తుల హర్షం

**తలకొండపల్లి జనవరి 24: ప్రభాతవార్త;** తలకొండపల్లి మండలంలో అతి కొద్ది కాలంలోనే ప్రారంభించిన బీటీ రోడ్డు పనులు వేగవంతంగా కొనసాగుతూ డబల్ బీటీ రోడ్డు నిర్మాణం పట్ల పలువురు గ్రామాల ప్రయాణికులు ప్రజలు హర్షం వ్యక్తపరుస్తున్నారు. తలకొండపల్లి మండలంలో ఎన్నో సంవత్సరాలుగా బీటీ రోడ్డుకు నోచుకోని చింతలపల్లి టూ మెదక్ పల్లి, చౌదర్పల్లి వెళ్లే రహదారి గత ప్రభుత్వంలో బీటీ రోడ్డు మంజూరై పూర్తి చేయడంతో ఇక్కడి గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తపరిచారు. వారి బీటీ రోడ్డు ఆనందం మురియకముందే అదే రోడ్డును ప్రస్తుతం డబల్ బ్యూటీ రోడ్డుగా మారుస్తూ అమంగల్ మండలం చింతలపల్లి గ్రామం నుంచి ఖానాపూర్ వెళ్లే రహదారి లో సుమారు 1.5

చింతలపల్లి టూ ఖానాపూర్ రోడ్డు డబల్ బీటి పనులు జరుగుతున్న దృశ్యం

కిలోమీటర్ మేరకు డబల్ రోడ్డు బిటి రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నడంతో పలువురి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఎన్నో సంవత్సరాలుగా గుంతల మాయంగా ఉన్న ఈ రోడ్డు తలకొండపల్లి మండలంలోని గౌరిపల్లి, ఖానాపూర్, కర్కాస్ తండా, గౌరుపల్లి తండా, జంగారెడ్డిపల్లి, మెదక్ పల్లి, రాంపూర్, చౌదర్పల్లి, మాదాయ పల్లి, వెల్జల్ తదితర గ్రామాల ప్రజలు ప్రతినిత్యం ఆమనగల్ మండల కేంద్రానికి ప్రతి నిత్యవసర సరుకులకు ప్రతిరోజు వెళ్తుంటారు. దీంతో గత ప్రభుత్వంలో బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయడంతో ఊపిరి పీల్చుకున్న ఆయా గ్రామాల ప్రజలు ప్రస్తుతం ఇదే రోడ్డును బీటీ రోడ్డుగా మారుస్తుండడంతో హర్షం వ్యక్తపరుస్తున్నారు. ప్రస్తుతం చింతలపల్లి నుంచి1.5 కిలోమీటర్ రోడ్డు 1.40 కోట్ల రూపాయలతో బీటీ డబల్ రోడ్డ నిర్మాణం చేపడుతుండడంతో టు వీలర్, ఆటో అలల్లో ప్రతినిత్యం ప్రయాణించే ప్రయాణికులు ఈ రోడ్డు నిర్మాణం పట్ల ఆనందం వ్యక్తపరుస్తున్నారు. డబల్ రోడ్డు పూర్తయిన రోడ్డు నుంచి మిగిలిన సుమారు 10కిలోమీటర్ల రోడ్డును కూడా డబల్ రోడ్డు నిర్మాణానికి సుమారు 15 కోట్ల రూపాయలు ప్రతిపాదనలు పంపినట్లు పంచాయతీరాజ్ డిప్యూటీ శ్రీనివాసులు తెలిపారు. అతి తొందరలోనే మిగిలిపోయిన రోడ్డు కు కూడా నిధులు మంజూరైన వెంటనే మెదక్ పల్లి వరకు డబల్ రోడ్డు పనులు పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఖానాపూర్ మాజీ సర్పంచ్ లు వెంకట్రాంరెడ్డి శంకర్ నాయక్, జంగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ వరలక్ష్మి రాజేందర్ రెడ్డిలతో పాటు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## విధులకు ఆటంకం కలిగించిన వారికి రిమాండ్ : ఎస్పి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 24, ప్రభాతవార్త:** జిల్లాలోని తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారుల విధులకు ఆటంకం కల్గించిన వారికీ 14 రోజుల రిమాండ్ విధించినట్లు జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి తెలిపారు. గురువారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో తాండూరు పట్టణంలోని విలమూన్ గ్రౌండ్ లో మొదటి గ్రూప్‌లోని వారు వి న్న, బి.శ్రీకాంత్, బి. టిల్లు అలియాస్ శ్రీధర్, శ్రీకాంత్, మల్లు, కార్తీక్, మనీ, వంశీ, మధు ఇంకొంతమంది, రెండవ గ్రూప్ వారైన శివప్రసాద్, కిరణ్, శివప్రసాద్, నిఖిల్, ప్రమోద్, సోమేశ్ ఇంకొందరు పాత గొడవలను మనసులో పెట్టుకొని గొడవ పడుతున్నారు. ఈ గొడవ విషయాన్ని కొందరు స్థానికులు డయల్ 100 కి కాల్ చేసి ఫిర్యాదు చేశారు. దీంతో బ్లూ కొల్ట్ కానిస్టేబుల్స్ సత్తార్, సాయి రాం లు వెళ్లి అట్టి గొడవను ఆపడానికి ప్రయత్నించారు. దీంతో ఇంద్రానగర్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు బాతుల శ్రీకాంత్, బాతుల టిల్లు పోలీసులతో దురుసుగా వ్యవహరించి వారి విధులకు ఆటంకం కలిగించారు. ఈ విషయంలో తాండూరు పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి, నింధితలను అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచడం జరిగింది. నింధితులకు న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధిస్తూ జైలుకు పంపించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఎవరైనా పోలీస్ విధులకు ఆటంకం కలిగిస్తే చట్ట రీత్యా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# పార్టీలకతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు

### రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి శామీర్‌పేటలో వాడి వేడిగా ప్రజాపాలన సభ

మాట్లాడుతున్న పట్నం మహేందర్‌రెడ్డి,పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇన్‌చార్జి, అధికారులు, రాష్ట్ర నాయకులు

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జనవరి 24, ప్రభాతవార్త** రాజకీయాలకు (పార్టీలకు) అతీతంగ అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు పంపిణీ చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన సభలో నిర్వహిస్తుందని, ఈ నెల 26వ తేదీ నుంచి నాలుగు రకాల సంక్షేమ పథకాలను పంపిణీ ప్రారంభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం శామీర్‌పేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ మున్సిపల్ విలీన వార్డు ఆఫీస్ వద్ద ప్రజాపాలన వార్డు సభ జరిగింది. ఈ సభ ముఖ్య అథితి వచ్చి వెళ్లిన తరువాత ఇందిరమ్మ ఇండ్ల జాబితా విషయంపై వాడి వేడిగా కొనసాగింది. ముందుగా వార్డు సభలో సంబంధిత అధికారులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతుభరోసా, రేషన్‌కార్డుల, ఇందిరమ్మ ఆత్మీయభరోసాల కోసం చేసుకున్న ధరఖాస్తుల విచారణ జరిగిన వాటి పేర్ల ముసాయిదా లబ్దిదారుల జాబితాలో ఉన్న పేర్లను చదివి వినిపించారు. ఈ సందర్భంగ పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ విప్,ఎమ్మెల్సీ పి.మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు, ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయం సాగు చేస్తున్న వారికి రైతుభరోసా, వ్యవసాయకూలీలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా పంపిణీ చేయటం జరుగ

## సిసి రోడ్డు పనులను త్వరగా పూర్తిచేయండి

### కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిశోర్

: మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌లకు వినతిపత్రం అందజేస్తున్న ఒగ్గు కిశోర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 24** : షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో గతంలో పది లక్షల రూపాయల నిధులతో మంజూరు కాబడిన సీసీ రోడ్డును త్వరగా పూర్తి చేయాలని కోరుతూ కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిశోర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మున్సిపల్ కమిషనర్ వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ రోడ్డు పనులకు టెండర్ దక్కించుకొని నేటి వరకు పనులు ప్రారంభించకుండా కాలయాపన చేస్తూ కాంట్రాక్టర్ టెండర్‌ను రద్దు చేసి, మరొక టెండర్ వేసి పనులు దక్కించుకున్న మరొక కాంట్రాక్టర్ కూడా పనులు చేయకుండా చేతులెత్తేశారని వినతిపత్రంలో పేర్కొన్నారు. సీసీ రోడ్డు పనులు చేయకుండా కాలయాపన చేసిన కాంట్రాక్టర్ల లైసెన్సులు రద్దు చేయాలని, అదేవిధంగా మరో టెండర్ వేసి సీసీ రోడ్డును వేయాలని, అదేవిధంగా చిన్నకుంటబడి నుండి లక్ష్మారెడ్డి ఇంటి వరకు మరొక రోడ్డును కూడా పూర్తి చేయాలని కోరుతూ కిశోర్ వినతిపత్రం అందజేశారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు: నందారం ప్రశాంత్

గ్రామసభలో పాల్గొన్న అధికారులు, నాయకులు

**కొడంగల్, జనవరి 24ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హస్నాబాద్, ఎద్దనందిగామ గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు మాత్రమే అందించేందుకు గ్రామాల్లో గ్రామసభలు పెట్టి పేర్లు ప్రకటించడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రేస్ ప్రభుత్వం రేషన్‌కార్డులు అందించిందన్నారు. తిరిగి ఇన్ని రోజులకు దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని ప్రజలకు రేషన్‌కార్డులతో పాటు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందన్నారు. జాబితాలో పేర్లు రాని వారు మండల కార్యాలయాలకు వెళ్ళి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ ఉషశ్రీ, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణీ, కాంగ్రేస్ నాయకులు టీ. భీమయ్యలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా విజ్ఞాన్ ప్రభోధానంద వార్షికోత్సవం

వార్షికోత్సవంలో మాట్లాడుతున్న ప్రపంచ రికార్డ్ సృష్టించిన మాలవత్ పూర్ణ

**ఘట్‌కేసర్, జనవరి 24, ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని జీవితంలో నిరే ్ధశించుకున్న లక్ష్యాలను సాధించుకోవచ ్చని ఇండియన్ మౌంటెన్ మాలవత్ పూర్ణ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని విజ్ఞాన్ ప్రభోధానంద ప్రశాంతి నికేతన్‌లో శుక్రవారం రాత్రి జరిగిన 24వ వార్షికోత్స వ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విజ్ఞాన్ ప్రభోధానంద, ఇసీఐఎల్ విజ్ఞాన్ గ్లోబల్ జెన్ స్కూళ్ల సంయుక్తంగా వార్షికోత్స వాన్ని నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస ్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. రైతుల కష్టాన్ని కల్లారా చూపించిన పదర పదరా అనే పాట, క్లాసికల్ పాటలు, నృత్యాలు అలరించాయి. ఇసీఐఎల్ విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు లవకుశ ప్రత్యేక టాలెంట్ శాస్త్రీయ సంగీతంలో త్వైకాండో ఆశ్చర్య ప్రదర ్శనలు ఆర్మీ సాంగ్ వెట్రాటిక్ పాటలపై నృత్యాలు హుషారుగా సాగాయి. విజ్ఞాన్ ప్రభోధానంద ప్రశాంత్ నికేతన్ ప్రిన్సిపాల్ మౌని స్టాలిన్, కె.భవాని, విజ్ఞాన్ గ్లోబల్ జెన్ స్కూల్ ప్రిన్సిపాల్ సరిత, విద్యార్థులను అభినందించారు. సీబీఎస్‌సీలో విద్యార్థులు ఉత్తీర్ణుతతో ముందు ఉండటమే కాకుండా ఆటపాటల్లో జాతీయ స్థాయిలో పోటీపడుతున్నారని తెలిపారు. ఒక మహిళగా ధృడ సంకల్పంతో ధైర్య సాహాసాలతో గురువులు, తల్లిదండ్రుల ప్రోత్సాహ సహకారంతో ప్రపంచ స్థాయిలో రికార్డు సాధించినట్లు పూర్ణ తెలిపారు. వివిధ అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశాంసాపత్రాలు, బహుమతులను ఆమె చేతుల మీదుగా అందజేశారు.

## బాలికలే భవిష్యత్తు వెలుగు దివ్వెలు: సిడిపిఓ శాంతిశ్రీ

**కందుకూరు, జనవరి 24, ప్రభాతవార్త:** బాలికలుఅన్నిరంగాలలోరాణించికన్నవారికిసవ ాజానికి మార్గ దర్శకులుగా నిలుస్తున్నారనిసిడిపిఓ శాంతిశ్రీ పేర్కొన్నారు. బాలికలు బాగాచదువుకుని బాలికలహక్కులు, సమానత్వం లక్ష్యసాధనతో ముందుకు సాగాలని సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు. జనవరి 24 జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకునిశుక్రవారంకందుకూరు మండలంలోని గురుకులబాలికల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనిచిన్నారులను ఉద్దేశించి మాట్లాడారు. పూర్వకాలంలో బాలికలకు సరైన విద్యావకాశాలు లేవని దానివలన బాలికలు చిన్నిచూపునకు గురైయ్యేవారన్నారు. నేడు పరిస్థితులు మారాయని విద్యతోపాటు అన్నిఅవకాశాలు పెరిగాయన్నారు.

బాలికలు బాగా చదువుకోవాలని బాలికల హక్కులు వారిభద్రత వంటి అంశాలపైన అవ గాహనపెంచుకోవాలన్నారు. దానిద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుంద ్నారు. విద్యార్థులు క్రమశిక్షణలో మార్గదర్శకులుగా నిలవాలన్నారు, ఈ సమయంలో బాల్య వివాహాలపైన అరోగ్యంపట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు.

ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ యువత సోషల్ మీడియాపట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్‌నేరాలు జరుగుతున్నాయని దానివలన

జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కందుకూరు గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమం

జీవితాలు నాశనమయ్యే అవకాశాలు ఉంటాయని దానికిదూరంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో బాగంగాబాలికలుతమ ప్రతిభా పాటవాలను అహ్లాదకమైన వాతావరణంలో డ్యాన్సులద్వారా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభా పాఠవాలలో ఉత్తమప్రతిభ కనబర్చిన బాలికలకు బహుతులు అంద జేశారు.

. ఈకార్యక్రమంలోఅనిత, శ్రీలక్ష్మి, ఇందిర, సబిత, శ్రీలత, అంగన్‌వాడీ టీచర్లు, అయాపాఠశాలల ఉపాధ్యాయులు, అరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలకు శిక్షణ

కిట్లను అందజేస్తున్న ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి

**వికారాబాద్‌రూరల్, జనవరి 24, ప్రభాతవార్త:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్ విత్ ఇంటలెక్చువల్ డిజబులిటీస్(మేదో వైకల్యం ఉన్న వ్యక్తుల సాధికారత కోసం జాతీయ సంస్థ) సికింద్రాబాద్ వారి సమన్వయంతో శుక్రవారం వికారాబాద్ డివిజన్ పరిధిలోని మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లకు ఒకశిక్షణకార్యక్రమం నిర్వ హించారు.

0 నుండి ఆరు సంవత్సరాల వయస్సు లోపు పిల్లలలో పెరుగు దల లోపము, వైకల్యా లను ప్రాథమిక దశలోనే గుర్తించడం గురించి మహావీర్ మెడికల్ కళాశాల ఆడిటో రియంలో ఒకరోజు శిక్షణ ఇచ్చారు.

ఈ శిక్షణార్యక్రమం నుజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ ప్రారంభించి మాట్లా డుతూ, ఆరు సంవత్స రాల లోపు పిల్లలలో ఎదుగుదల, వైకల్యలోపాలను ఏ విధంగా గుర్తించాలనే అంశాలను శిక్షణలో శ్రద్ధగావిని తెలుసుకొని క్షేత్రస్థాయిలో అమలుపరచాలని సూచించారు.

అనంతరం శిక్షణ ఇవ్వడానికి వచ్చిన డాక్టర్ ఋషికేశ ్దేశ్‌పాండే, డాక్టర్ గౌతమ్ రాజ్ చిన్నపిల్లలలో ఉండే పెరుగుదల లోపాలు, అం వైకల్యం, అటిజం వినికిడి లోపం, మానసిక వైకల్యం, బుద్ధిమాంద్యం వంటి లోపాలను, పిల్లలలో ప్రాథమిక దశలోనే గుర్తించి తగు వైద్యసహాయం అందించినట్లయితే వారు సాధారణ పౌరులుగా ఎదిగేందుకు కృషిచేసిన వారవుతారని తెలిపారు.

ఈశిక్షణ కార్యక్రమాన్ని ట్రైనీకలెక్టర్ ఉమాహారతి సందర్శించి చిన్నపిల్లల్లో వచ్చే లోపాలను, వైకల్యాలను ప్రాథమిక దశలోనే గుర్తించాలని సూచించారు. అనంతరం ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లకుఎర్లీ ఇంటర్వెన్షన్ కిట్ ను అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీడీఎంహెచ్ఓ డాక్టర్ రవీంద్రయాదవ్, డాక్టర్ ప్రవీణ్, డవ బబిప్యూట ీడెమోశ్రీనివాసులు, డీపీహెచ్ఎన్ఓ చండీశ్వరి, హెల్త్ ఎజుకేటర్ రజిత పాల్గొన్నారు.

హాజరైన అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు

## జెపి దర్గాలో 'ఘర్షణ' ఘటనపై తప్పుడు సంకేతాలు

జేపీ దర్గాలో జరిగిన దాడుల దృశ్యం

**మతాల మధ్య చిచ్చుకు యత్నం**
**రెండు వర్గాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం**
**సోషల్ మీడియాలో విస్తృతంగా తప్పుడు ప్రచారం**
**పోలీసులను అప్రతిష్ట పాలు చేసేందుకు కుట్ర**

**షాద్‌నగర్, ప్రభాతవార్త,(జనవరి 24** : కుల మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకునే సందిట్లో సడేమియా గాళ్లకు ఇదేం పైత్యమో తెలియదు గానీ, రెండు వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్ర సిద్ధం చేశారు. అటుప్రభుత్వాన్నిఇటుపోలీసులను మరో వైపు దర్గాపవిత్రతను దెబ్బతీసే విధంగా చేస్తున్నారు. దర్గాపై తప్పుడు సంకేతాలతో వ్యవహరిస్తూ తమ స్వప్రయోజనాల కోసం వెంపర్లాడు తున్నారు కొందరు దుర్మార్గులు. రంగారెడ్డిజిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ ంలోని పవిత్ర పుణ్యక్షేత్రం హజరత్ జహంగీర్ పీర్ దర్గా వద్ద జరిగిన ఒక సంఘటనను సోషల్ మీడియాలో కొందరు తప్పుగా చిత్రీకరించి జనాలకు తప్పుడు సంకేతాలను అందజేస్తున్నారు. దీనిని ఇరు వర్గాల మధ్య చిచ్చుగా మార్చేందుకు కుట్రలు కూడా పన్నుతున్నారు. ఈ సంఘటన క్లియర్‌కట్‌గా ఉంది. కొత్తూరు పోలీసులు చొరవ తీసుకొని వెంటనే కేసు కూడా నమోదు చేసి చర్యలు తీసుకున్నారు. కానీ కొందరు సందిట్లో సడేమియాగాళ్లుమాత్రం తమకక్ష్యల కార్పణ్యాలకు అవసరాలకు ఈ సంఘటన తప్పుగా చిత్రీకరించి వాడుకునేందుకు ప్లాన్ పక్కాగా సిద్ధం చేశారు.

అసలేం జరిగింది..?

జేపీ దర్గాలో గత సోమవారం హైదరాబాద్‌కు చెందిన భక్తులు ఫరూఖ్ హుస్సేన్, రాంపూర్ మసూద్, షేక్ సమీ, షేక్ ఇసాక్ దర్గా దర్శనం కోసం వచ్చారు. వీరి వాహనాలను బలవంతంగా నిలిపి పూలు కొనుగోలు చేయాలని జేపీ దర్గాకు చెందిన సద్దాం, బురాన్, ఫయూం, షేక్ అఫ్రోజ్‌లు బలవంత పెట్టారని, ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన ఫరూఖ్ హుస్సేన్, జేపీ దర్గాకు చెందిన సద్దాం తదితరుల మధ్య వాగ్వాదం చెలరేగి ఘర్షణకు దారితీసిందని స్థానికులు చెబుతున్నారు. పూజా సామాగ్రి కొనుగోలు అంశంలో తలెత్తిన ఈ వివాదం చిలికి చిలికి గాలివానలా మారి కర్రలతో ఇరు వర్గాలు చితకబాదుకున్నారు. పోలీసులకు 100 ద్వారా సమాచారం అందడంతో వెంటనే అప్రమత్తమైన కొత్తూరు పోలీసులు హుటాహుటిన చర్యలు చేపట్టారు. పోలీసుల రంగ ప్రవేశంతో హైదరాబాద్‌కుచెందినవారు పరారయ్యారు. మిగిలిన స్థానికులపై పోలీసులు కఠినంగానే వ్యవహరించి వెంటనేకేసు నమోదు చేశారు. ఇంతవరకు బాగానే ఉంది...ు. కానీ సోషల్ మీడియాలో మాత్రం కావాలనే ఈ సంఘటనను తప్పుగా చిత్రీకరించారు. ఈ వీడియోలు వైరల్ కావడంతో అటు ప్రభుత్వానికి ఇటు స్థానిక పోలీసులకు, పవిత్ర పుణ్యక్షేత్రానికి చెడ్డపేరు ఆపాదించే విధంగా కొందరు స్టేటస్‌లు కూడా దర్జాగా పెడుతున్నారు. వాస్తవాలు ఈ విధంగా ఉంటే చిత్రీకరణ చేసి మసిబూసి మారేడుకాయ చేసే విధంగా దర్గా పవిత్రతను దెబ్బతీస్తున్న వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన ఎంతైనా ఉంది. పోలీసులు సకాలంలో స్పందించి కేసులు కూడా నమోదు చేశారు. ఈ సంఘటనలో హైదరాబాద్‌కు చెందిన వారు కూడా స్థానిక వ్యాపారస్తులపై కర్రలతో దాడి చేశారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించకుంటే నష్టం జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఇకనైనా వాస్తవాలు గమనించి చర్యలు తీసుకోవాలని, పవిత్ర పుణ్యక్షేత్రంలో జీవిస్తున్న వ్యాపారస్తులు, మత్త పెద్దలు ఆయా వర్గాల నాయకులు అందరు పోలీసులను కోరుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదని, కుల మతాల మధ్య చిచ్చుపెట్టి వాటితో రాజకీయ నిప్పు రాజేసేందుకు సిద్ధంగా ఉన్నవారిపై చర్యలు తీసుకోవాలని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారి పట్ల కూడా చర్యలకు ఉపక్రమించాలని, సీసీ ఫుటేజీలు పోలీసులు కాకుండా ఇతరులు సేకరించి వాటిని తప్పుడు విధానాలతో జనాలకు చూపిస్తున్న వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేయాలని కొత్తూరు పోలీసులను దర్గా వాసులు వేడుకుంటున్నారు.

## రూ.4.02 కోట్లతో అభివృద్ధిపనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

### ఘట్‌కేసర్‌లో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల పోటాపోటీ పర్యటన

**ఘట్‌కేసర్, జనవరి 24, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం రూ.4 కోట్ల అభివృద్ధి పనులకు ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డిలు ప్రారంభోత్సవాలు, శంకుస్థానలు చేశారు. మున్సిపల్ పాలకవర్గం కాలపరిమితి ఇంకా రెండు రోజులే ఉండటంతో ఒక్కో వార్డుకు రూ.20 లక్షల చొప్పున మున్సిపల్ సాధారణ నిధులు (ఎంజిఎఫ్)/ ప్రత్యేక నిధులు రూ.4 కోట్లు కేటాయించి బీటీ రోడ్లు, సిమెంట్‌రోడ్ల నిర్మాణానికి ప్రజాప్రతినిధులు శ్రీకారం చుట్టారు. ఈకార్యక్రమానికి శాసనమండలి ప్రభుత్వ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి విచ్చేసి మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్‌తో కలిసి కొబ్బరికాయలు కొట్టి శిలాఫలకాలను ఆవిష్కరించారు.

ఓఆర్ఆర్ టోల్‌ప్లాజా వద్ద టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్‌బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్‌లు మహేందర్‌రెడ్డికి సా ్వగతం పలికి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ల వార్డుల్లో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ కౌన్సిలర్ల వార్డులో ఎమ్మెల్యే మల్లారెడ్డిలు పోటాపోటీగా పాల్గొని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మహేందర్‌రెడ్డి బుగ్గానగర్, అంబేద్కర్‌నగర్, దత్తాత్రేయకాలనీ రోడ్డులో, మల్లారెడ్డి శివారెడ్డిగూడ, ఎన్ఎఫ్‌సీనగర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ, కొండాపూర్‌లలో వేర్వేరుగా వెళ్లి శిలాఫలకాలను ప్రారంభించారు. 11వ వార్డు ఎదులాబాద్ రోడ్డుమధ్యం దుకాణం పక్కన నుంచి నారాయణగార్డెన్ వెనున సాయినిఖిత వెంచర్ వరకు చేపట్టనున్న సీసీ రోడ్డు, 3వ వార్డులో ఎదులాబాద్ రోడ్డు నుంచి చంద్రాస్కూల్ వరకు చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను మాత్రం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా స్థానిక వార్డు కౌన్సిలర్లు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలను శాలువాతో సన్మానించారు. అభివృద్ధి పనుల విషయంలో పార్టీల కౌన్సిలర్లకు ప్రాధాన్యతను ఇస్తూ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా పాల్గొనడం గమనార్హం. ఈకార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూరవజ్రేశ్‌యాదవ్, మున్సిపల్‌చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ బి.చంద్రశేఖర్, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, నస్రీన్‌సుల్తానా, సల్లూరి నాగజ్యోతి, చిల్కూరి హేమలత, బర్లశశికళ, కడుపొల్ల మల్లేశ్, మేకల పద్మారావు, షేక్‌జహంగీర్, బండారి వసంత, బత్తుల నరేశ్‌యాదవ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, మేనేజర్ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలుయాదవ్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ సర్పంచులు మెడబోయిన వెంకటేశ్, బద్దం గోపాల్‌రెడ్డి, నానావత్ రూప్‌సింగ్‌నాయక్, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, కందుల కుమార్, సొసైటీ డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొక ్క సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, బొక్క ప్రభాకర్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు సల్లూరి నర్సింగ్‌రావు, బొక్క ప్రభాకర్‌రెడ్డి, బర్ల దేవేందర్, నోములనవీన్ ప్రకాష్, బొక్క జంగారెడ్డి, విబి.వెంకటనారాయణ, బొంత వెంకటేశ్, ఎండి.రహిముద్దిన్, వడ్లకొండ శివయ్య, నానావత్ సురేశ్‌నాయక్, గుర్జకుంట నర్సింహ్మ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మెరుగు నరేశ్‌గౌడ్, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్, బీఆర్ఎస్‌పార్టీల నాయకులు పాల్గొన్నారు.



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఓఆర్ఆర్ టోల్‌ప్లాజా వద్ద మహేందర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

## శివాలయం నిర్మాణ పనులకు భూమిపూజ

దేవాలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న కౌన్సిలర్ మానస

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 24)** : షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో పార్వతాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో శివాలయం నిర్మాణం పనులకు స్థానిక కౌన్సిలర్ మానస యాదగిరి (చిన్న) భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, అశోక్, ఆంజనేయులు, సాయి దేశ్‌ముఖ్, శ్యామ్, సత్తయ్య, ఈశ్వరయ్య, నారాయణ, రాజు, ప్రభాకర్, ప్రవీణ్ సింగ్, భరత్, శ్రీను, శర్వయ్య, రాములు, మోహన్, గుండు శరత్, మహిళలు సంతోషమ్మ, లక్ష్మీ, లావణ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ ఆర్థిక సహకారం

: ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 24** : షాద్‌నగర్ పట్టణంలోని హాజీపల్లి రోడ్డు విజయ్‌నగర్ కాలనీలో గల శ్రీ వీరాంజనేయ సహస్ర లింగేశ్వర స్వామి దేవాలయంలో అభివృద్ధి పనులకు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి రూ.50వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు జి.బాలగోపాల్, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, భగవంత్ గౌడ్, సురేందర్ గౌడ్, సుమధీర్ (బబ్లూ), సుధీర్ పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ ఆల్‌ఇండియా ఛాంపియన్ షిప్ ప్రారంభం

### పాల్గొన్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్, ్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 24 :** హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహిస్తున్న 18వ రాజీవ్‌గాంధీ ఆల్ ఇండియా అండర్ 19 టీ-20 క్రికెట్ ఛాంపియన్ షిప్ టోర్నమెంటు ప్రారంభోత్సవ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. మాజీ పార్లమెంటు సభ్యుడు, ఏఐసీసీ సెక్రెటరీ వి.హనుమంత్ రావు ప్రతియేటా నిర్వహించే ఈ పోటీల్లో శ్రీలంక, మలేసియా, దుబాయ్‌తో పాటు 12 రాష్ట్రాల జట్లు పాల్గొంటున్నాయి. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కార్పోరేషన్ చైర్మన్ మెట్టుసాయి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ఎమ్మెల్సీలు బల్మూర్‌వెంకట్, తీన్మార్ మల్లన్న,ు పాల్గొన్నారు.

## వాసవి బిల్డర్స్ అధినేత విజయ్‌కుమార్ అభినందనలు

విజయ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పలబట్ల ఆనంద్, తదితరులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 24)** : వాసవి బిల్డర్స్ అధినేత ఎర్రం విజయ్ కుమార్, ఎర్రం వనిత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారిని పట్టణానికి చెందిన విశిష్ట జ్యువెల్రర్స్ అధినేత పలబట్ల ఆనంద్ శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి సేవాకేంద్రం ప్రసిడెంట్, ప్రధాన కార్యదర్శి కొల్పూరు రమేష్, ప్రధాన కార్యదర్శి నాచం ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్ తదితరులు విజయ్‌కుమార్ దంపతులను సన్మానించారు.

### ప్లాట్లను చదును చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు

**జిల్లెడుచౌదరిగూడ, జనవరి 24,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లాల్‌పహాడ్‌లో గల ఓ వెంచర్‌లో గల ప్లాట్లు చదును చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పాట్ల యజమానులు పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. మహ్మద్ అబ్దుల్ వనంపల్లి గ్రామ శివారు సర్వే నెంబర్ 86లో 5ఎకరాల 24గుంటల భూమిలో 157మందికి ప్లాట్లు ఉన్నాయి. అయితే ఈ ప్లాట్లను వనంపల్లి గ్రామానికి చెందిన సూరారం పెద్ద యాదయ్య, సూరారం మల్లేష్, సూరారం రాములు, సూరారం యాదయ్య, సూరారం చంద్రయ్య, సూరారం రవి, కొందుర్గు గ్రామానికి చెందిన బోయ శంకర్‌లు గురువారం రాత్రి ప్లాట్లలో ఉన్న రూమును కూల్చివేసి ప్లాట్ల రాళ్లను తొలగించి చదును చేశారు. పాట్లలో అక్రమంగ చొరగడి ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పెర్కొన్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు

### .9 న వరంగల్ తెలంగాణ జానపద జాతర

**చిక్కడపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:** తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేందుకు వేధిక సిద్ధమైంది. సినిమా టీవీ జానపద కళల వేదికగా వరంగల్లో ఫిబ్రవరి 9న మహత్తరమైన జానపద జాతర కనుల విందు చేయనున్నది. సకల కళల కళాకారుల ఉద్యమ గళం విప్పనున్నది. సినిమా రంగంలోని పెద్ద హీరోల గుత్తాధిపత్యంపై సవాలు చేయనున్నారని తెలంగాణ ప్రజా సంస్కృతి కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర

## మృతురాలి కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం

**తలకొండపల్లి, జనవరి 24ప్రభాతవార్త** మెదక్ పల్లి గ్రామంలో బిజెపి కార్యకర్త శానామోని సంతోష్ తల్లి శానమోని రాజమ్మ( 63) మరణించినంది. ఈ సందర్భంగా ఆచరన్న సేవ సమితి ద్వారా 3500 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో చంద్ర ధన మాజీ సర్పంచ్ బక్కి కుమార్ మెదక్ పల్లి బిజెపి నాయకులు మల్లేష్ నరేందర్ పర్వాతాలు శ్రీను శ్రీను శ్రీను టి మల్లేష్ టి ప్రవీణ్ సాయి కుమార్ విష్ణు లక్ష్మి నారాయణ మహేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## గాయపడిన వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే

**తలకొండపల్లి, జనవరి 24ప్రభాతవార్త** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పోతుగంటి బాలకిష్టయ్యకు గాయాలయ్యాయి. ప్రమాదవశాత్తు చెయ్యి విరిగిపోవడంతో విషయం తెలుసుకున్న కల్వకుర్తి శాసనసభ్యులు కాశిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం హైదరా బాదులోని జీవన్ ఆసుపత్రిలో బాధితుడిని పరామర్శించి ఆర్థిక సహకారం అందించారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకు లు నర్సింహారెడ్డి, తుమ్మ నరసింహ, బోళ్ల యాదగిరి, పురుషోత్తం, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల శ్రేయస్సే సిఐటియు లక్ష్యం

### సిఐటియూ జిల్లా అధ్యక్షుడు అశోక్

### శ్రీరామ స్పిన్నింగ్ మిల్ కంపెనీలో సిఐటియూ విజయం

మేడ్చల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియూ నేతలు

**మేడ్చల్, జనవరి 24. ప్రభాతవార్త ః** కార్మికుల శ్రేయస్సుకు ఎల్లవేళలా పాటుపడే కార్మిక యూనియన్ సిఐటియూ అని ఆ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్ అన్నాడు. మేడ్చల్ మండలం ఎల్లంపేట శివారులో గల శ్రీరామ్ స్పిన్నింగ్ మిల్ కంపనీలో శుక్రవారం జరిగిన కార్మిక యూనియన్ ఎన్నికల్లో టిఆర్ఎస్‌కేవీపై సిఐటియు ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా ఎన్నికల అనంతరం మేడ్చల్ బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో డబ్బును లెక్కచేయకుండా అత్యధిక మెజారిటీతో సిఐటియును గెలిపించినందుకు గాను కార్మికులకు రుణపడి ఉంటామని అన్నారు. గతంలో టిఆర్ఎస్‌కేవి యూనియన్ నాయకత్వంలో జరిగిన కార్మికుల వేతన ఒప్పందం విషయంలో కార్మికులకు తీరని నష్టం జరిగిందని తెలిపాడు. అంతకు ముందు సిఐటియు చేసిన వేతన ఒప్పందంలోని అనేక అంశాలను తొలగించి, అగ్రిమెంట్ తగ్గించారని ఆరోపించాడు. ఈ విషయాన్ని గమనించిన కార్మికులు ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్‌కేవిని ఓడించి సిఐటియును గెలిపించారని అన్నాడు. రాబోయే రోజుల్లో సిఐటియు కార్మికుల పక్షాన నిలబడి పోరాడి, వారి సమస్యలను పరిష్కారం చేస్తామని తెలిపాడు, ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్‌కేవి నాయకత్వం డబ్బులు పంచి కార్మికులను బెదిరించి అనేక రకాల ప్రలోభాలకు గురి చేసినా, నిజాయితీగా నిలబడి సిఐటియును గెలిపించినందుకు కార్మికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేసే విదంగా కృషి చేస్తానని అన్నాడు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు దేవేందర్, సిపిఎం మండల కార్యదర్శి నరేష్, నాయకులు సుధాకర్ రావు, నర్సింగ్ రావు, యాదగిరి పద్మావతి, బేగం, నాగరాణి, దేవమ్మ, శ్యాంరావు, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాగొట్టుకున్న సెల్ ఫోన్లు అందజేత

**కొడంగల్ రూరల్ జనవరి 24 ప్రభావత వార్త** వికారాబాద్ జిల్లా:కొడంగల్‌మండలోని పలువురు వ్యక్తులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు (సీఈఐఆర్) పోర్టల్ ద్వారా కనుగొని తిరిగి వారికి అందజేసినట్లు కొడంగల్ ఎస్సై జీవి. సత్యనారాయణ తెలిపారు. కొడంగల్ మండల పరిధిలోని రుద్రారం గ్రామనికి చెందిన మహేష్,(30),కోస్గి మండలం నాచారం గ్రామానికి చెందిన టీ. సురేష్ తమ సెల్ ఫోన్లు పోయినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పోయిన సెల్ ఫోన్లను (సీఈఐఆర్) పోర్టల్ సహాయంతో వారి సెల్ ఫోన్లను ట్రాక్ చేసి బాదితులు ఇద్దరికి అందించినట్లు ఎస్సై జీవి.సత్యనారాయణ తెలిపారు.ఫోన్లు అందుకున్న బాధితులు ఎస్సైకి ధన్యవాదాలు తెలిపారు.

## స్కూల్ వార్షికోత్సవంలో ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు

**అత్తాపూర్ జనవరి24,ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేటర్ కిస్మత్పూర్ లోని కిడ్స్ స్లేట్ ప్లే స్కూల్ మొదటి వార్షికో త్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ 9వ డివిజన్ కార్పొరేటర్ ప్రతినిధి లంకల సంగారెడ్డి, పదవ డివిజన్ కార్పొరేటర్ ప్రశాంత్ నాయక్ లు ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. వార్షికోత్సవం సందర్భంగా చిన్నారుల సాంస్క్ రృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. బుడిబుడి నడకలతో చిన్నారులు వేసిన స్టెప్పులు అలరించాయి ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# జనాల హృదయాల్లోంచి పుట్టిందే జానపదం

### షాద్‌నగర్ జర్నలిస్టు కేపీ

### షాద్‌నగర్ బొబ్బిలి చెరువు వద్ద డాన్సర్ బిట్టు

### కొరియోగ్రాఫర్ రాజు మాస్టర్ పర్యవేక్షణలో పాట షూటింగ్

### షూటింగ్‌ను లాంఛనంగా ప్రారంభం

**షాద్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త, జనవరి 24 :** మనదేశంలో జానపద సంగీతానికి ప్రత్యేక స్థానముందని, ఈ సంగీతం కష్టపడి తయారు చేయబడింది కాదని, జనాల హృదయాల్లోంచి స్వేచ్ఛగా పుట్టినదే జానపరం అని షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్టు ఎండీ ఖాజాపాష (కేపీ) అన్నారు. ఈటీవీ శ్రీదేవి డ్రామా కంపెనీ ప్రముఖ కొరియోగ్రాఫర్ కోనేటి రాజు మాస్టర్ నృత్య దర్శకత్వం వహించగా కెమెరా డీవోపీ చౌహాన్ సచిన్, హీరోగా అమృత్, హీరోయిన్‌గా డాక్టర్ బిట్టు ఈ నృత్యంలో నటించారు. 'జిల్లేడు తొవ్వల్ల మల్లెలు తెచ్చిన మరదలా మధుబాల' అనే జానపదంతో ఉర్రూతలూగించడానికి ప్రేక్షకుల ముం దు త్వరలోనే వస్తున్నారు. ఫరూఖ్‌నగర్ బొబ్బిలి చెరువు వద్ద కొరియోగ్రాఫర్ రాజు మాస్టర్ దర్శకత్వంలో జరుగుతున్న ఈ షూటింగ్‌ను సీనియర్ జర్నలిస్టు కేపీ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాకారులను ఉద్దేశించి జర్నలిస్టు కేపీ మాట్లాడు తూ.. జానపదం సంగీతా నికి నియమ నిబంధనలు లేవని, ఎవరి చిత్తానుసారం వారు స్వేచ్ఛగా పాడుకోగ లిగినదని వివరించారు. సం గీతం, దాని వివిధ శాఖలు బాగా అభివృద్ధి చెంది, ప్రచారంలోకి రాకముందే ఈ జానపద సంగీతం ప్రచారంలో ఉందన్నారు. పూర్వం, ఆధునిక (శాస్త్రీ య) సాంకేతిక జ్ఞానం అభివృద్ధి చెందని రోజుల్లో వ్యవసాయం లాంటి శారీరక శ్రమ నుండి ఉపశమనం కోసం రకరకాల పాటలు పాడుకుంటూ పనులు చేసు కునే వారని అవే జానపద గీతాలని, వీటినే పల్లెపా టలు అంటారని పేర్కొ న్నారు. ఈ పాట అన్ని వర్గాలకు అమితంగా నచ్చుతుం దని, ఈ పాట ప్రేక్షకా దరణ పొందాలని జర్నలిస్టు కేపీ ఆశించారు. ఈ కార్యక్రమంలో యువ నాయ కుడు మధు, తదితరులు పాల్గొన్నారు.

పాట షూటింగ్‌ను ప్రారంభిస్తున్న జర్నలిస్టు కేపీ

## చింతకొండపల్లిలో ఏమైంది..!

### మలుపు తిరుగుతున్న గ్రామపంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీ చోరీ

### గ్రామంలో రాజకీయ అలజడి

గ్రామపంచాయతీ సిబ్బందిపై దాడి

### పోలీసులకు, ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసిన బాధితుడు

### అధికార పార్టీ నాయకుడినంటూ దౌర్జన్యం..?

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 24) :** కేశంపేట మండలం చింతకొండపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీకి చెందిన ప్రభుత్వ ట్రాక్టర్ బ్యాటరీని ఓ గ్రామ నాయకుడు దొంగిలించిన ఘటన ఇప్పుడు కీలక మలుపు తిరుగుతోంది. ఈ వ్యవహారం బహిర్గతం కావడంతో గ్రామ పెద్దలు, నాయకులు జోక్యం చేసుకొని దొంగతనం జరిగిన బ్యాటరీ స్థానంలో మరో బ్యాటరీని పెట్టించారు. ఇది మనసులో పెట్టుకొని బ్యాటరీ కోసం పట్టుబట్టిన గ్రామ పంచాయతీ ట్రాక్టరన డ్రైవర్‌పై కక్ష్య పెంచుకున్న సదరు నాయకుడు శుక్రవారం దాడికి పాల్పడడంతో ఈ సంఘటన కేశంపేట పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. గ్రామస్థుల, బాధితుల కథనం ప్రకారం చింతకొండపల్లి గ్రామపంచాయతీ ప్రభుత్వ ట్రాక్టర్ బ్యాటరీని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడిగా చెప్పుకుంటున్న గుండెల జంగయ్య తీసుకెళ్లి తన వాహనానికి అమర్చుకున్నాడు. బ్యాటరీ తీసుకువెళ్లే సమయంలో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ నాగపోగు రాములు భార్య ప్రత్యక్షంగా చూసింది. బ్యాటరీ దొంగిలించిన విషయాన్ని భర్తకు చెప్పడంతో ఈ వ్యవహారం గ్రామ పంచాయతీ వద్దకు చేరుకుంది. కొంతమంది పెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది బ్యాటరీని యథావిధిగా పెట్టాలని లేకపోతే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని చెప్పడంతో సదరు స్థానంలో తిరిగి బ్యాటరీని పెట్టారు. ఇంతవరకు బాగానే ఉంది. బ్యాటరీ తీసుకువెళ్లిన విషయాన్ని రాద్దాంతం చేస్తావా అంటే శుక్రవారం ఉదయం ప్రజలకు నీటి సరఫరా చేసేందుకు విధి నిర్వహణలో ఉన్న నాగపోగు రాములుపై కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడిగా చెప్పుకుంటున్న జంగయ్య దాడికి పాల్పడ్డాడు. దీంతో ఈ వ్యవహారం తెరమీదకు వచ్చింది. బాధితుడు రాములు కేశంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంత దౌర్జన్యం



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బాధితుడు రాములు

ఏమిటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు దీనిపై విచారణ జరిపి కేసు నమోదు చేస్తారా..లేక రాజకీయ ఒత్తిడికి లోనవుతారా తెలియాల్సి ఉంది.

**ఇలాంటివి ఉపేక్షించం - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం**

అధికార పార్టీ అంటూ పేరు చెప్పుకొని ఇలాంటి అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించబోమని కేశంపేట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం మెచ్చరించారు. ఈ సంఘటన తన దృష్టికి కూడా వచ్చిందని మీడియా అగిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇలాంటి అరాచకాలు ఉపేక్షించబోమని, అతనికి పార్టీలో ఎలాంటి పదవి లేదని, కానీ అతను పదవి ఉందని గ్రామంలో చెప్పుకుంటే తమకు సంబంధం లేదన్నారు. పార్టీలో అతను ఒక సామాన్య కార్యకర్త అని స్పష్టం చేశారు.

**ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు**

కేశంపేట ఎంపీడీవో కార్యాలయంలో బాధితుడు రాములు ఫిర్యాదు చేశాడు. విధి నిర్వహణలో ఉన్న తనపై అకారణంగా జంగయ్య అనే వ్యక్తి దాడి చేశాడని, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీని దొంగతనం చేసి అడ్డంగా దొరికి మళ్లీ తనపై దాడులకు పాల్పడ్డాడని ఎంపీవో కృష్ణయ్యకు ఫిర్యాదు చేశారు.

**ఫిర్యాదులు అందాయి..సీఐ నరహరి**

చింతకొండపల్లి గ్రామంలో బ్యాటరీ దొంగతనంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు అందాయని కేశంపేట సీఐ నరహరి తెలిపారు. ఈ విషయమై మీడియా వివరణ కోరగా ఆయన స్పందిస్తూ వ్యవహారంపై బాధితుడు రాములు ఫిర్యాదు చేశారని, అదేవిధంగా జంగయ్య కూడా పరస్పర ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. వీటిని విచారించి చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టం అభినందనీయం

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేదురువల్లి భాస్కర్ గౌడ్

**కేశంపేట జనవరి 24 ప్రభావత వార్త** జన్మనిచ్చిన తల్లిదండ్రుల పేరు పైన తమకు ఉన్నంతలో ఇతరులకు సహాయం చేయడం అభినందనీయమని అన్నారు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేదురువల్లి భాస్కర్ గౌడ్. కేశంపేట మండల పరిధిలోని నిర్ధావెల్లి గ్రామానికి చెందిన రొయ్యల జంగేశ్ తన తండ్రి రొయ్యల తిరుపతయ్య జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలకు 20 వేల రూపాయల విలువ చేసే సౌండ్ సిస్టం ప్రభుత్వ విద్యాలానికి అందజేశారు. తన తండ్రి పేరు పైన విద్యాలయానికి సౌండ్ సిస్టం అందించిన జంగేశ్ గ్రామస్తులు పలువురు యువకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ తో పాటు , మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్త శ్రీశైలం, ఉపాధ్యక్షుడు ఖాజా పాషా,మాజీ ఉపసర్పంచ్ ఖాజా పాషా దిద్దుల జంగయ్య, దిద్దెల ముత్యాలు, కోడిగంటి నాగరాజు, సిల్వేర్ చంద్రయ్య, బంగ్ల మల్లయ్య, బడక తిరుపతయ్య, మున్నూరు శీను, మహమ్మద్ సిరాజ్, సయ్యద్ వాజిద్, ఢిల్లి నాగేష్, ఎర్గమోని మహలింగం, బాలకిషన్, దిద్దుల ప్రవీణ్, మోహిజ్ ఖాన్,జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ చంద్రశేఖర్ రెడ్డి,కరుణాకర్ గౌడ్,స్కూల్ టీచర్లు, విద్యార్థులు గ్రామస్తులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దర్శన్ గౌడ్‌కు ఘనంగా సన్మానం

**కేశంపేట జనవరి 24 ప్రభాతవార్త** జర్నలిస్టుల పాత్ర సమాజం కి ఎంతో కీలకమని అన్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తార్నాక శ్రీనివాసరావు. షాద్ నగర్ గ్రేడ్ 1 గ్రంథాలయ శాఖ ఆర్గనైజర్,మీడియా సెక్రటరీగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్ట్ అల్వాల దర్శన్ గౌడ్ ను కేశంపేట మండలం కొం డారెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తార్నాక శ్రీనివాసరావు శుక్రవారం శాలువాతో సత్కరించారు.ఈసందర్భంగా దర్శన్ గౌడ్ కు శుభాకాం క్షలు తెలిపారు.రాబోయే రోజుల్లో అయన మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.ఆయనకు పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు తోటి మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో వట్టెల లింగం యాదవ్, లింగం ముదిరాజ్,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేటలో ప్రజాపాలన గ్రామ సభ

**శామీర్‌పేట, జనవరి 24, ప్రభాతవార్త** శామీర్‌పేటలోని విలీన గ్రామపంచాయతీ వార్డు కార్యాలయం వద్ద గల గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మేడ్చల్ జిల్లా నాయకులు, జిల్లా సిపిఐ నాయకులు పాల్గొని అర్హులైన నిరుపేదలను గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శుక్రవారం శామీర్‌పేటలో ప్రజాపాలన వార్డు సందర్భంగ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, జిల్లా ఎఐకెఎస్ నాయకులు, పాల్గొని పార్టీ అధిష్టానం పిలుపు మేరకు నిరసనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రకటించిన విధంగ అమలుకు సేకరించిన వివరాల ఆధారంగ అర్హులైన పేద రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ రైతుభరోసా కింద 12వేల రూపాయలు అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. నిజమైన నిరుపేదలు,అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మఆత్మీయ రైతుభరోసా అందించాలని ఆ తరువాత ప్రజాపాలన వార్డుసభలో వారు పాల్గొని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాయిలుగౌడ్‌తో పాటు రాష్ట్ర రైతు సంఘం గౌరవాధ్యక్షులు ఎస్.వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నిమ్మల నర్సింహ్మ, అధ్యక్షులు జంగయ్య, కోశాధికారి చంద్రయ్య, నాయకులు నరేంద్రచారి, మండల నాయకులు కె.సంజీవ, జిల్లాకార్యనిర్వాహక కార్యదర్శి డిజి నరేంద్రప్రసాద్, చీర్ల కౌసల్య, సమీనా, డి.మహేందర్, మురళిధర్‌రాజు, రమేశ్, పలువురు గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు అరకొర నిధులు అవమానకరం

### ముదిరాజ్ ప్రజాచైతన్య యాత్రలో అందెబాబయ్య

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 24) :** బీసీ కార్పోరేషన్‌లో అరకొర నిధులు ప్రభుత్వం కేటాయించి ముదిరాజులను తీవ్రంగా అవమానిస్తుందని షాద్‌నగర్ ముదిరాజ్ సంఘం నేత అందె బాబయ్య ముదిరాజ్ విమర్శించారు. శుక్రవారం షాద్‌నగర్ నియోజకవర్గానికి చేరుకున్న ముదిరాజ్ చైతన్య బస్సు యాత్రకు ముదిరాజ్ సంఘం రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షుడు అందెబాబయ్య ముదిరాజ్, షాద్‌నగర్ ముదిరాజ్ సంఘం తాలుకా అధ్యక్షుడు మంగ వెంకటేష్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ సంఘం నాయకులు భారీగా తరలివచ్చి బస్సుయాత్రకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా అందె బాబయ్య మాట్లాడుతూ ముదిరాజ్‌లను బీసీ డి నుండి బీసీ ఎ లోకి రాకపోవడం వల్ల ఆర్థిక నష్టాలను, సామాజిక వెనకబాటుతనం, రాజకీయ వెనకబాటును రూపు మాపాలనే ఉద్దేశంతో బస్సు యాత్ర చేపట్టినట్లు తెలిపారు. పండగ సాయన్న జయంతిని, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయడం సంతోషకంగా ఉన్నప్పటికీ కార్పోరేషన్‌కు అరకొర నిధులు కేటాయించడం జాతిని అవమానించడమేనని అన్నారు. ముదిరాజ్‌లకు రూ.2 వేల కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్‌లకు అధిక సంఖ్యలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అందె పైలయ్య ముదిరాజ్, కృష్ణయ్య ముదిరాజ్, భూపాల్ ముదిరాజ్, మంగ అశోక్ ముదిరాజ్, కుడుముల బాల్‌రాజ్ ముదిరాజ్, కొండె యాదయ్య ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### ప్రత్యేక అధికారి లాలయ్య

**కొందుర్గు జనవరి 24 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అర్హులందరికి అందుతాయని ప్రత్యేక అధికారి లాలయ్య అన్నారు. శుక్రవారం కొందుర్గు ప్రజాపాలన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ ఉపాధి పథకాలు అందుతాయన్నారు. రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్. మాజీ ఎంపిటిసి కావాలి యాదయ్య, అగ్రికల్చర్ రాజరత్నం, మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ రాకేష్, ఏపీఓ నర్సింగ్ రావు, పంచాయతీ కార్యదర్శి బాబయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి, రాములు గౌడ్, బోయ కృష్ణయ్య, ఎం చంద్రశేఖర్ గోవర్ధన్ గౌడ్, తి గలపల్లి గోపాల్, భీమారావు మానయ్య, పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్ పార్టీ నుంచి మహేందర్‌రెడ్డి సస్పెండ్

**కొత్తూర్, జనవరి 24, ప్రభాతవార్త :** అనేక అక్రమాలతో పాటు వివిధ ఆరోపణలు ఎదుర్కొంటూ పోలీసు కేసుల్లోకి రిమాండ్‌కు తరలించిన కొత్తూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వసుపుల మహేందర్ అలియాస్ తిమ్మాపూర్ మహేందర్‌ను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసింది. కొత్తూర్ మున్సిపల్ స్టేషన్ తిమ్మాపూర్‌కు చెందిన వసుపుల మహేందర్ కాంగ్రెస్ పార్టీ కొత్తూర్ మున్సిపల్ ఉపాధ్యక్షులు పార్టీకి చెడ్డ పేరు ఆపాధించే విధంగా తయారై అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న మహేం దర్ పార్టీలో కొనసాగకుండా మున్సిపాలిటీ, మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, హరినాథ్‌రెడ్డి శుక్రవారం సస్పెండ్ చేస్తూ మీడియాకు ప్రకటన విడుదల చేవారు. ఓ మహిళను నమ్మించి మోసం చేసి బెదిరింపు లకు పాల్పడ్డ కేసులో మహేందర్‌ను పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. ఈ నేపథ్యంలో మీడియాలో ప్రధానంగా మహేందర్ గురించి వార్తలు కూడా వెలుగుచూశాయి. మహేందర్ రియల్ ఎస్టేట్ వ్యాపారరం గంలో ఎంతోమందికి అన్యాయం చేశాడనే ఫిర్యాదులు కాంగ్రెస్ పార్టీని చుట్టుముట్టాయి మరికొంతమంది మహిళలు కూడా కొందరు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది. అదేవిధంగా పోలీస్‌స్టేషన్‌కు కూడా మహేందర్ బాధితులు ఫిర్యాదుల పర్వాన్ని కొనసాగిస్తున్న నేపథ్యంలో భవిష్యత్తులో మహేందర్ లాంటి నాయకుడు కాంగ్రెస్ పార్టీలో ఉంటే ఎపార్టీకే చెడ్డ పేరు వస్తుందన్న భావనతో స్థానిక నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మహేందర్‌ను సస్పెండ్ చేశారు. మహేందర్ రియల్ ఎస్టేట్ లావాదేవీలకు పార్టీకి కూడా ఎలాంటి సంబంధం ఉండదని అతడు వ్యక్తిగతంగా మంచి ప్రవర్తన లేకుండా ఎంతోమందిని ఇబ్బందులకు గురిచే సిన విషయాలు తమ దృష్టికి వస్తున్నాయని, మరి కొంతమంది బాధితులు కూడా ఉన్నట్టు సూచనప్రాయంగా చెబుతున్నారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, గొంగళ్ల హరినా థ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్యక్షులు కర్రోళ్ల సురేం దర్, మండల యూత్ అధ్యక్షులు శివశంకర్‌గౌడ్, మున్సిపాలిటీ కోశాధికా రి చింతసాయి తేజేశ్వర్, రాజు, పాశం కృష్ణ, జెనిగ శివ ఉన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

### - ఇబ్రహీంపట్నం ఆర్టిసి డిపో మేనేజర్ వెంకటనర్సప్ప

### - ప్రమాద రహిత డ్రైవర్లకు సన్మానం

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తున్న డిఎం వెంకటనర్సప్ప, ట్రాఫిక్ పోలీసులు

**ఇబ్రహీంపట్నం, జనవరి 24, ప్రభాతవార్త :** ఆర్టీసి డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటించి రోడ్డు ప్రమాదలు నివారించాలని ఇబ్రహీంపట్నం ఆర్టిసి డిపో మేనేజర్ వెంకటనర్సప్ప అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా శుక్రవారం ఇబ్రహీంపట్నం ఆర్టీసి డిపోలో డ్రైవర్స్‌దే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సిఐ గురునాయుడు, ఆర్ఎస్ఐ సాయి ముఖ్యఅతిథులుగా హాజరై డ్రైవర్లకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆర్టీసి డిపో నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్డు భద్రతా నియమాలపై ప్లకార్డులతో డ్రైవర్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రమాదరహిత డ్రైవర్స్ ఎండి.జియాద్దిన్, పి.వెంకటయ్య, టి.యాదయ్యలను సన్మానించి నగదు బహుమతిని అందజేశారు. అదేవిదంగా హైర్ బస్ డ్రైవర్స్ పి.కృష్ణారెడ్డి, బి.మహేష్, యండి.ఖైసర్‌లను సన్మానించారు. కార్యక్రమంలో ఏఎం రాజేష్, ఏఎం అజయ్, ఎస్‌టిఐ వెంకట్ నాయక్, ఈడబ్లూబి సభ్యులు జంగయ్య, సూపర్‌వైజర్స్ సదానందం, ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరుల్లున్నారు.

## సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

### మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 24, ప్రభాతవార్త

జిల్లా కలెక్టరేట్ వద్ద సిఎం చిత్రపటానికి ఉపాధ్యాయులు క్షీరాభిషేకం చేశారు. శుక్రవారం సాయంత్రం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు మంత్రి వర్గ ఉపసంఘం తీసుకున్న నిర్ణయం సిఫారసు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులు సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్

## మున్సిపల్ సిబ్బందిని సత్కరించిన కౌన్సిలర్ శ్రీలతబుచ్చిరెడ్డి

మున్సిపల్ సిబ్బందిని సన్మానించిన కౌన్సిలర్ సామల శ్రీలత బుచ్చిరెడ్డి దంపతులు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 24, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ 13 వ వార్డు కౌన్సిలర్ సామల శ్రీలతబుచ్చిరెడ్డి దంపతులు తన పదవీ కాలం ముగుస్తున్నందున మున్సిపల్ సిబ్బందికి నూతన వస్త్రాలతోపాటు కొంత నగదు అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మున్సిపల్ వార్డులో పనిచేస్తున్న 30 మంది మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది, ఏలక్ట్రీషీయన్స్,వాటర్ మ్యాన్, డ్రైవర్లు, సూపం వైజర్లకు నూతనవస్త్రాలతోపాటు500రూపాయల నగదు అందజేసి శాలువాకప్పిసత్కరించినట్లు శ్రీలతబుచ్చిరెడ్డి తెలిపారు. గత అయిద ండ్లుగా తనవార్డులో చెప్పిన వెంటనే ప్రజలకు సేవలు అందించినందుకు బాధ్యతగా వారిని సత్కరించినట్లు తెలిపారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

శ్రీ నేతాజీ గురుదేవ్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన

**తాండూరు టౌన్ జనవరి24,ప్రభాతవార్త :** శ్రీ నేతాజీ గురుదేవ్ గురుకుల పాఠశాలలో నేతాజీ జయంతి ఉత్సవాలు విద్యార్థులు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమక్షంలో ఉత్సాహంగా జరిగాయి విద్యార్థుల ప్రదర్శనలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, శ్లోకాలు మరియు నాటికలు అందర్నీ ఆకట్టుకున్నాయి పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై తమపిల్లల ప్రతిభను చూస్తూ గర్వంతో మురిసిపోయారు పాఠశాల డైరెక్టర్‌మణిమాలమాట్లాడుతూ స్వాతంత్ర కాంక్షను రగిలించిన సూర్యుడు, జయంతే కానీ వర్ధంతి లేని అమరుడు ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి తెల్లవారిగుండెల్లో నిద్రించిన వీరుడు శ్రీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ఆయనే మన పాఠశాలకుస్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపల్‌శివలీలమాట్లాడుతూఇలాంటికార్యక్రమాలు విద్యార్థుల సృజనాత్మ కతను వెలికితీస్తాయి విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి చాలా అవసరమని వివరించారు. దేశభక్తి విద్యా వినోదం సంస్కృతిని ఒకే వేదికపై తీసుకొచ్చిన ఈ వేడుక సందడిగా ముగిసింది.

## మండల ప్రజా పరిషత్ భవన నిర్మాణం

**నందిగామ జనవరి 24 ప్రభాతవార్త:** నందిగామ మండల కేంద్రంలో

బేస్మెంట్ వరకే పరిమితమైన మండల ప్రజా పరిషత్ భవన నిర్మాణం పనులు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో వేగ వంతంగా సాగుతున్నాయి. ఎస్డిఎఫ్ నిధులతో నిర్మిస్తున్న కార్యాలయ భవనం పిల్లర్ల వరకు లేచి స్లాబ్ వెయ్యడానికి సిద్ధమైంది. ఈ భవనాన్ని గణతంత్ర దినోత్సవ వేడుకల వరకు పూర్తి చేయాలని అనుకున్న పనుల జాప్యంతో సాధ్యపడలేదని కాంట్రాక్టర్ బిక్షపతి చెప్పారు. ఏది ఏమైనా పట్టు వీడని విక్రమార్కుడి వలే అరకోర వసతులతో నడుస్తున్న మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి పూర్తిచేయాలని కార్యాలయ అధికార సిబ్బంది కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు.

### ఎన్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో
## మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన ఫయాజ్

**నందిగామ జనవరి, 24 ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ సహకారంతో నిర్వహిస్తున్న నందిగామ

ఫయాజ్ కు మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందజేస్తున్న రవికుమార్ గౌడ్

ప్రీమియర్ లీగ్8 క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం కింగ్స్ లెవెన్ పంజాబ్ లక్నో సూపర్ జెంట్స్ మధ్య హోరా హోరిగా జరిగిన మ్యాచ్లో కింగ్స్ లెవెన్ పంజాబ్ విజయం సాధించింది. ఈ మ్యాచ్లో ఫయాజ్ 56 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు. అవార్డును నందిగామ గ్రామానికి చెందిన సార రవికుమార్ గౌడ్ అందజేశారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య
### పోలీసులకు ఫిర్యాదు చేసిన భార్య తేజస్విని

**నందిగామ జనవరి 24 ప్రభాతవార్త:** నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన అంకం కుమార్ (32) గురువారం భార్య ఇంట్లో లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ కృష్ణకుమార్ తెలిపారు. ఇంటి గృహ నిర్మాణంలో ఇంటి పక్క వారితో తలెత్తిన వివాదంతో వారు వేధించడంతోనే తన భర్త తనువు చాలించాడని తేజస్విని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంఘటన విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## ప్రారంభమైన గుర్రంపల్లి జాతర

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 24,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి గ్రామసమీపంలో గల గుప్రంపల్లి గుర్రంపీర్ జాతర శుక్రవారం నుంచి ప్రారంభం అయింది. ఇందులో భాగంగ మొదటి రోజు గంధోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రంపీర్ వద్ద దట్టిలు, పాత్యాల్ సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. గుర్రంపీర్‌ను నమ్ముకున్న భక్తులు సుఖసంతోషాలతో ఉండాలని గ్రామ పెద్దలు వేడుకున్నారు. గందోత్సవ కార్యక్రమాన్ని తహసీల్దారు జగదీశ్వర్, ఎస్ఐ విజయ్‌లు పర్యవేక్షించారు. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజుకు చేరుకున్న ప్రజాపాలన గ్రామ సభలు

గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



: లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ డ్యానియెల్,

గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీవో మహేష్ కుమార్

### పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యం ఎమ్మెల్యే కాలె యాదయ్య

**నవాబుపేట జనవరి 24,ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రజల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని చెవేళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య హితవు పలికారు. శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన స్వగ్రామం చించల్‌పేట గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, ప్రభుత్వం వేరు వేరు కాదని ఈ రెండు దృవాలు ఒకటిగా వ్యవహరించినపుడే సమాజం అన్నికోణాల్లో అభివృద్ధి సాధిస్తుందనిఅన్నారు. ఈనేపథ్యంలోనే గ్రామసభలు వారదిగా పనిచేస్తాయని వాటిని శాంతియుతవాతారణంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామసభలు క్షేత్రస్థాయిలో శాసన సభల లాంటివిగా భావించాలన్నారు. ఏలాంటి గ్రామసభలు నిర్వహించిన వాటిసారూపత్య ఒక్కటేనని చెప్పారు. చివరిరోజు 10 గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో మొత్తం 1104 దరఖాస్తులు అధికారులకు అందాయి. వాటిలో రైతుబరోసా 82, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా 86, రేషన్ కార్డుల కోసం 752, ఇందిరమ్మ ఇళ్ళ కోసం 184, దరఖాస్తులుఅందాయి. ఈకార్యక్రమంలో ప్రత్యేకాధికారులు తహశీల్దార్ జయరాం, ఎంపీడీవో అనురాధ, ఉపతహశీల్దార్ శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు రాజ్యలక్ష్మీ,ప్రవీణ, వరలక్ష్మీ,గీత, వేణుకుమార్, ఏపీవో లక్ష్మి, శోభ,మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్వహించే గ్రామసభలు ప్రజలను మభ్యపెట్టడానికే రాష్ట్ర సర్పంచుల సంఘం సంయుక్త కార్యదర్శి కొత్తగూడ మాజీ సర్పంచ్ సాదమల్లారెడ్డి

**కందుకూరులో**

**కందుకూరు,జనవరి 24, ప్రభాతవార్త:**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు హైడ్రామాగా నిలుస్తుందని చాటలో తవుడుపోసి కుక్కలకు నక్కలకు పంచాయతీ పెట్టినట్లుగా ఉన్నదనిజవాబు దారితనం లేదని రాష్ట్ర సర్పంచుల సంఘం సంయుక్త కార్యదర్శి కొత్తగూడ మాజీ సర్పంచ్ సాదమల్లారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రెండునెలల క్రితం ప్రజా పాలన పేరుతో సంక్షమ పథకాలు అందిస్తామంటు ప్రజలనుండి అర్జీలు (దరఖాస్తులు) తీసుకున్న పాలకులు వాటి పరిష్కారం చూపకుండానే మళ్లీ గ్రామసభల పేరుతో ప్రజల నుండి దరఖాస్తులు తీసుకుని ప్రజలను ఆశల పల్లకిలో ఉరడిస్తుందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజాస్వామ్య వ్యవస్థ లేకుండా పోయిందని ప్రజా ప్రతినిధులు లేకపోవడం వలన ప్రజలసమస్యలకు పరిష్కారమార్గాలు చూపేనాదుడు కరువైనారన్నారు. ప్రజలకష్టాలు దైవాదీనంగామారాయన్నారు. ప్రజా ప్రతినిధులు లేక గ్రామాలలోయేదాదికావస్తుందనిగతంలో పరిపాలన సాగించిన సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులు నేటికి అందడం లేదని ఇక కొత్తగా వచ్చేవారికి పరిపాలన ఎలా సాధ్యమవుతుందన్నారు.

నేడు ప్రభుత్వం హడావుడి చూస్తుంటే త్వరలో జరుగబోయే స్తానిక సంస్థలకు జరుగబోయే ఎన్నికల స్టంట్‌గా కనిపిస్తుందని ఆర్జీల స్వీకరణ టైంపాస్ కార్యక్రమమేనని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రడివిల్లాలంటే స్థానిక సంస్థలుపటిష్టంగా ఉండాలని ప్రజలకు జవాబుదారితనం చేరువగా ఉండాలని దానికోసం ప్రభుత్వాలు వెంటనే స్థానిక సంస్థలకుసత్వరం ఎన్నికలు నిర్వహించాలని స్థానిక సంస్థలకు నేరుగా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వ పథకాలన్ని స్థానిక సంస్థల పర్యవేక్షణలో సాగాలని దాని ద్వారానే ప్రజలకు న్యాయమైన సేవలు అందుతాయని మల్లారెడ్డి పేర్కొన్నారు.

**కోట్‌పల్లిలో ఎంపీడీఓ డ్యానియెల్..**

**కోట్‌పల్లి,జనవరి 24,ప్రభాతవార్త;** అర్హులందరికీ సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించెందుకు సిద్దంగా ఉందని ప్రజలు ఎంపీడీఓ డ్యానియెల్ అన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లిమండలపరిధిలోని ఎన్కెపల్లి,ఎన్నారంగ్రామాలల్లోప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందివ్వడం జరుగుతుందన్నారు. రైతుభరోసాకు సంబంధించి మొత్తం,14ఇందిరమ్మ ఆత్మీయభరోసాకు సంబంధించి 30, కొత్త రేషన్ కార్డులు, కోసం 121, రేషన్‌కార్డు యాడింగ్ కోసం 57, ఇందిరమ్మ ఇండ్లకోసం 110,దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, పాల్గొన్నారు,

రైతు బరోసాకు ధరకాస్తు చేసుకోండి

**జిల్లెడు చౌదరిగూడలో..**

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 24,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతీష్టాత్మకంగ చేపట్టిన రైతుబరోసాకు ధరకాసస్తు చేసుకోవాలని ఏఓ రాజేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 1వ తేది 2025సంవత్సరం లోపు కొత్తగా పట్ట పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతుబరోసా కోసం వ్యవసాయ శాఖ అధికారుల వద్ద ధరకాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 30వ తేదిన వరకు రైతులు ధరకాస్తు చేసుకోవాలని సూచించారు. కొత్త పట్టదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు తమ ఆధార్‌కార్డు, బ్యాంకు ఆకౌంట్, పట్టదారు పాసుపుస్తకం, ఎన్రోల్మెంట్ ఫామ్‌లతో వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన పెర్కొన్నారు.

**తాండూరు వార్డు సభ కార్యక్రమంలో**

**తాండూరు, జనవరి 24, ప్రభాతవార్త :** పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన వార్డు సభలో భాగంగా శుక్రవారం తాండూరు మున్సిపల్ పరిధిలోని 33వ వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కోసం లబ్దిదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పక్కా అమలు చేసేందకు కృషి చేస్తుందని అన్నారు. అర్హులైనప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతులకు రైతు భరోసా, కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వార ఆర్థిక సహాయం అందించేందకు ప్రభుత్వం కసరత్తుచేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 26 నుండి కొత్త పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై పని బాటలేని కొందరు చేస్తున్న రెచ్చగొట్టే మాటలను ఎవరు నమ్మవద్దని సూచించారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలను నిరంతరం అమలు చేసే బాద్యత ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న,మార్కెట్‌కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి వార్డు కౌన్సిలర్ ప్రవీణ్‌గౌడ్, పార్టీనాయకులు,వివిదవార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు ం పాల్గొన్నారు

**దుద్యాల్‌లో ప్రజా పాలన గ్రామ సభలో..**

**దుద్యాల్,జనవరి 24, ప్రభాతవార్త:** మండలంలోని ఫార్మా బాధిత గ్రామమైన రోటిబండ తండాలో గ్రామసభ ప్రశాంతంగా జరిగింది. గ్రామసభలో ఎంపీవో మహేష్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ం సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అన్నారు. నవంబర్ నెలలో ఫార్మా కంపెనీ ఏర్పాటు కొరకు భూసేకరణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్ ఇతర అధికారులపై దాడి జరిగిన సంఘటన నేపథ్యంలో పరిగి డిఎస్పి శ్రీనివాస్, కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై భరత్ రెడ్డి, ట్రైనీ ఎస్సైలు రాహుల్, కృష్ణ మరో 10 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. దుద్యాల్ మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో తహసిల్దార్ కిషన్ నాయక్ పాల్గొని, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు.

ఈ పథకాలకు అర్హులైన వారిని గుర్తించేందుకు వీలుగా గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శుక్రవారంతో మండలంలో ప్రజాపాలన గ్రామసభలు ముగిసినట్లు తహసిల్దార్ కిషన్ నాయక్ తెలిపారు. మండలంలోని మొత్తం గ్రామసభలలో రైతు భరోసాకు 252, కొత్త రేషన్ కార్డులకు 1003, రేషన్ కార్డులో కొత్త సభ్యుల చేర్పులకు 715, ఇందిరమ్మ ఇళ్ళకు 625 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో తహసిల్దార్, ఎంపీవో లతోపాటు పరిగి డీఎస్పీ శ్రీనివాస్, సిఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై భరత్ రెడ్డి, ట్రైనీ ఎస్సైలు రాహుల్, కృష్ణ, ఉప తహసీల్దార్ వీరేశ్‌బాబు,ఆర్ఐనవీన్‌కుమార్ఏఈఓలు భావన, మాణికేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, ఆనంద్,రెవె న్యూ సిబ్బంది ఉషప్ప, నర్సింలు, లాలప్ప, మారుతి, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు
### తాండూరు పట్టణ సిఐ సంతోష్‌కుమార్

**తాండూరు, జనవరి 24, ప్రభాతవార్త :** మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుశిక్ష తప్పదని తాండూరుపట్టణసిఐసంతోష్‌కుమార్ హెచ్చరించారు. తాండూరు పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఉమా హారతిఒక రోజు జైలు శిక్షతో పాటు ఒకొక్కరికి రూ1000 జరిమాన విధించినట్లు సిఐ సంతోష్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కరణ్‌కోట్ గ్రామానికి చెందిన రవిచారి, మోహన్‌లకు ఒక రోజు జైలు శిక్షతో పాటు ఒకొక్కరికి రూ.1000 జరిమాన విధించగా.. మద్యం సేవించి వాహనాలునడిపిన మరో9మందికి ఒక్కొక్కరికి రూ.1000జరిమాన విధించినట్లు వివరించారు.

అదేవిదంగా డ్రైవింగ్ లెసెన్స్, ఇతర దృవ పత్రాలులేకుండా డ్రైవింగ్‌చేస్తూ పట్టుబడిన 9మందికి ఒకొక్కరికి రూ.2500 జరిమాన విధించారని, అంతేకాకుండా పట్టణంలో తోపుడు బండ్లతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న ఇద్దరికి రూ.500చొప్పున జరిమాన విధించినట్లు వెల్లడించారు. పట్టణంలో ఎవరైనా మద్యం సేవించి వాహనలు నడిపినా.. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ సంతోష్‌కుమార్ హెచ్చరించారు.

## ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నది కాంగ్రెస్సే

సిసిరోడ్డు ప్రారంభోత్సవ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జీ వజ్రేశ్ యాదవ్.

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 24, ప్రభాత వార్త:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలు విజయ వంతంగా అమలు చేస్తున్నామని మేడ్చల్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంఛార్జీ తోటకూర వజ్రేశ్ యాదవ్ అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో శుక్రవారం 40 లక్షల నిధులతో నిర్మించిన సీసీరోడ్డు, మహిళా భవన్‌కు ప్రారంభోత్సవం చేశారు. స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ఇంఛార్జీవజ్రేశ్ యాదవ్‌తోపాటుమాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, నియోజకవర్గ కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేశ్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్. శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రెరాజేశ్,నాయకులు ఎస్. శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## చదువులకు తల్లిదండ్రులు పోత్సహించాలి
### పరిగి జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప

సమావేశంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప

**పరిగి జనవరి 26 ప్రభాతవార్త:** బాలికలను చిన్న చూపు చూడొద్దని బాలికల చదువులకు తల్లిదండ్రులు పోత్సహించాలని పరిగి జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప అన్నారు.. జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకుని అంకిత స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పరిగి మండల పరిధిలోని ఇబ్రాహీం పూర్ గ్రామంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరిగి జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప మాట్లాడుతూ.... బాలికలను వ్యత్యాసం లేకుండా చదివిస్తూ పెంచాలని సూచించారు. బాలికలు తమ కాళ్ళపై తాము నిలబడేంతవరకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు.

మెయింటనెన్స్ కేసులుఎక్కువగాకొడుకులు చూడటం లేదని పట్టించుకోవడం లేదనికేసులు వస్తూ ఉంటాయని అదే విషయంలో ఎక్కడ కూడా ఆడవారు కేసులువేసినట్లు రావడంలేదని తెలిపారు.ఆడపిల్లను భారం అనుకోవద్దన్నారు. ఇబ్రాహీంపూర్ గ్రామంలో సమావేశంలో మహిళను గౌరవిస్తూపురుషులు మహిళలకు కుర్చీలు ఇచ్చి పురుషులు నిలబడటం మీరిచ్చే గౌరవం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ ప్రకాష్ కుమార్, లీగల్ హెడ్ కౌన్సిల్ గౌస్ పాషా, అడ్వకెట్లు శివారెడ్డి, వెంకటేష్, ఏం ఎల్ ఎస్ సి మోహన్, గ్రామ పెద్దలు గోవర్ధన్‌డ్డి, బాలయ్య, శ్రీనివాసరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## మైసమ్మ దేవాలయంలో పూజలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 24 :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని 23వ వార్డులో గల లక్ష్మీనరసింహ్మ కాలనీలోని శ్రీ మైసమ్మ తల్లి దేవాలయంలో పట్టణ సాయిమిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం పుష్యమాసం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి సంవత్సరం పుష్య మాసంలో నిర్వహించే పూజాకార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టినట్లు సత్యనారాయణ తెలిపారు. ప్రతినెల సంకష్ట చతుర్థి పూజా కార్యక్రమాలతో పాటు ప్రతి సంవత్సరం పుష్యమాసంలోఅమ్మవారికిపూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నరేందర్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదానకార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో కైలాస్‌నాథ్, విజయ్, శ్రీశైలం,కుమార్, ఆర్.ప్రసాద్, భూషణ్,నరేష్, మల్లేష్, అగ్గనూరు రాజు, వజ్రం, నరసింహ్మ,కోటిలింగం గౌడ్ శేరి ఎనివాసరెడ్డి, అభిలాష్, ప్రవీణ్, పూర్ణచందర్, శివాచారి, సుధీర్, మధు, గుట్టరాజు, పాల్గొన్నారు.

అమ్మవారి దేవాలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

## ఐదేండ్ల అభివృద్ధి రూ.169కోట్లు : మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ కప్పరి స్రవంతిచందు

### ఆరు ఎస్టిపీలకు ప్రతిపాధనలు సిద్ధం చేశాం
### ఎన్ని అడ్డంకులు వచ్చినా అభివృద్ధిని ఆపలేదు
### ఇబ్రహింపట్నం మున్సిపాలిటీలో పాలకవర్గం వీడ్కోలు సభ

**ఇబ్రహింపట్నం, జనవరి 24, ప్రభాతవార్త :** ఎన్నిఅడ్డంకులు వచ్చినా అభివృద్ధిని ఆపకుండా ఐందేండ్ల పదవీ కాలంలోఇబ్రహింపట్నం మున్సిపాలిటీని రూ. 169.20 కోట్లతో అభివృద్ధి చేశామని మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ కప్పరి స్రవంతి చందు అన్నారు. నేటితో మున్సిపాలిటీల పాలకవర్గం పదవి కాలం పూర్తి కానుంది. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ కప్పరి స్రవంతిచందు అధ్యక్షతన పాలకవర్గం, అధికారులతో వీడ్కోలు సభను నిర్వహించారు. కౌన్సిలర్లు తమఐదేండ్లఅనుభూతులు పంచుకున్నారు. అనంతరం వీడ్కోలుసందర్భంగా ఛైర్‌పర్సన్,కౌన్సిలర్లు శాలువాలు, పూలబొకేలతో సన్మానించుకున్నారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ రవీంద్ర సాగర్, వైస్ చైర్‌పర్సన్ బర్లమంగాజగదీశ్వర్ యాదవ్, కౌన్సిలర్లు ఈర్లపల్లి సునీత వెంకటరెడ్డి, నీళ్ల భానుగౌడ్, నాయిని సత్యనారాయణ, నీలం శ్వేతాబాలు, పంది శంకరయ్య, ఆకుల మమతఆనంద్, మహమ్మద్ సుల్తానాబేగం మక్బూల్,యాచారం సుజాతరవి,నరాల విశాలవిద్యాసాగర్, భర్తకి జగన్, కసరమోని పద్మమల్లేష్, నల్లబోలు మమతశ్రీనివాస్ రెడ్డి ,అల్వాల్ జ్యోతి, శ్రీలత రాంబాబు, కో ఆప్షన్ సభ్యులు టేకుల రాంరెడ్డి,మహమ్మద్ మోబిన్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చేసినవి..చేయాల్సినవి

తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రెండేండ్లపాటు కరోనా మహమ్మారి రావడంతో మున్సిపాలిటీ అభివృద్ధి కాస్త వెనుకబడిందని అయినా పట్టు విడవకుండా తనకు పాలకవర్గం స్థానిక ప్రజాప్రతినిధులు ఎవరూ సహకరించకున్నా మున్సిపాలిటీ అభివృద్ధి కొసం అహర్నిశలు కృషిచేశానని ఛైర్‌పర్సన్ కప్పరి స్రవంతిచందు పెర్కొన్నారు.ఇబ్రహింపట్నం మున్సిపాలిటీలో ఇప్పటికే రూ.70 కోట్ల అభివృద్ధి పనులు పూర్తియ్యాయన్నారు. రూ.20.91 కోట్ల అభివృద్ధి పనులు ప్